## జూన్ 2నుంచి తీన్మార్ మల్లన్న రాష్ట్రవ్యాప్త పాదయాత్ర

తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్న తీన్మార్ మల్లన్న, రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలనానికి తెరలేపారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ యాత్ర వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం బీసీలకు, వెనుకబడిన తరగతులు రాజ్యాధికారం కల్పించడమేనని అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి మల్లన్న పార్టీ 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' వర్గాలు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. బీసీల సామాజిక న్యాయం, రాజకీయ హక్కులు, వారిని అధికారంలో భాగస్వాములను చేయడమే లక్ష్యం


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

శనివారం,మార్చి,28,2026

పేజీలు : 8


# అంగరంగ వైభవంగాఇల్లందకుంటలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

### -పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే దంపతులు..-ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌష్ ఆలం..-జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు..వేలాదిగా తరలివచ్చిన భక్తజనం..





ప్రజాదర్బార్, కరీంనగర్ :ఆశేష భక్తజనం.. వేదమంత్రాలు తాళాలు తప్పట్ల మధ్య సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కరీంనగర్ జిల్లా నుంచియే కాక వరంగల్ హనుమకొండతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కనుల పండువగా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు. రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పూలమాలలు సమర్పించారు. వారంతా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ప్రతి ఏట నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. ప్రతిఘట్టం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. వేలాదిమంది భక్తులు దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. వి విఐపి లు ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం పలు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఏసిపి మాధవి, దేవస్థానం ఈవో సుధాకర్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పలువురు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఇంధన నిల్వలు తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి,27:**తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27, 2026 నాటి అధికారిక గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం , సామాన్య వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే, రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే, మార్చి 26 నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్‌ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా, రవాణా , వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా, ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ. మొత్తంగా చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది.

## బిజిలీపూర్‌లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



వట్‌పల్లి, మార్చ్ 27 (ప్రజా దర్బార్): వట్‌పల్లి మండల పరిధిలోని బిజిలీపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆరుగొండ అరవింద్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసి, అందరూ భక్తి భావంతో స్వీకరించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో కళకళలా డింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిప్రిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

లోకేశ్వరం మార్చి 27 (ప్రజా దర్బార్)లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ మరియు హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సీతారామస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో మోస్తూ గ్రామ వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో శోభయాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ మాల ధరించిన భక్తులు భక్తి పాటలకు నృత్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం విగ్రహాలను హనుమాన్ ఆలయానికి తరలించి రాజేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకార్చనలు గావించారు. తదనంతరం బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,హనుమాన్ భక్తులు, మహిళలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశ్రీశ్రీ గరుడ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్

అయిజ మార్చి 27( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యా ణ మహోత్సవం పట్టణంలోని 9వ వార్డు, మాలపేట కాలనీ (ఏ-క్లాస్ పురం రోడ్డు) నందు వెలసిన శ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయం లో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన భక్తులు, ఈ కార్యక్రమంలో బిఅయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిగతా వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు, అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్‌ను, వైస్ చైర్మన్ మాల నర్సింహులు ను, బి



ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్లాస్ పూరం నరసింహారెడ్డి , మల్లికార్జున్ రెడ్డి, చాకలి ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మధు మాస్టర్,నాగన్న గౌడు, బ్రహ్మయ్య, జొల్ల బ్బాయి , సిద్ది రామప్ప లను,17వ వార్డు కౌన్సిలర్ మాల పద్మ మాల నాగరాజు,9వ వార్డు కౌన్సిలర్ శివ, మిగతా కౌన్సిలర్లను ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలి

## -సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు

ఏటూరు నాగారం మార్చి 27 (ప్రజాదర్బార్): ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మరమ్మతు పనులను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శుక్రవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామంలో కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ గుంతలు తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ ధ్వంసమైంది. దీనివల్ల గత కొంతకాలంగా కొన్ని వార్డుల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. మరమ్మతులకు అవసరమైన ప్రత్యేక సామాగ్రిని ఇప్పటికే ఇతర ప్రాంతాల నుండి తెప్పించామని, పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి శనివారం కల్లా



అన్ని వార్డులకు యథావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనివార్య కారణాల వల్ల జరిగిన ఈ అంతరాయానికి గ్రామ ప్రజలు సహకరించాలని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాముడి ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి ప్రజాపాలన రామరాజ్యం గా కొనసాగాలి

## కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,27, జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ లో యువకులు ఏర్పాటుచేసిన శ్రీరామనవమి ఉత్సవంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ ధర్మాన్ని సంస్కృతిని కాపాడుటకు యువత ముందుకు రావాలని అన్నారు శ్రీరాముడు సీతాదేవి దంపతుల ఆదర్శాన్ని చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పవలసిన అవసరం ఉందని రామాయణం చరిత్రలో కుటుంబాలు ఎలా ఉండాలని గౌరవించాలని సమాజానికి అందించారని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణలో ఉన్న దేవాలయాలను సంస్కృతిని కాపాడుటకు నిధులు కేటాయిస్తున్నారని భద్రాద్రి రామచంద్రాలయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి రామచంద్రునికి అభివృద్ధికి



500 కోట్లు కేటాయించి గోల్కొండ నవాబు తానిషా మహారాజును గుర్తు చేసిందని ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యం రామరాజ్యం కొనసాగుతుందని అన్నారు ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ యు శివ అశోక్ రెడ్డి దుర్గ ప్రసాద్ నరసింహులు పృథ్వీచరన్ తదితరులు పాల్గొన్నారు,

## మామిడిపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు



రంగారెడ్డి 27 మార్చి (ప్రజాదర్బార్):– షాద్ నగర్ నియోజవర్గంలోని నందిగామ మండలంలోని మామి డిపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు.శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీరామ శోభ యాత్రలో భాగంగా నిర్వహిం చిన బైక్ ర్యాలీని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు భక్తులు కాషాయ జెండాలు పట్టుకుని"జై శ్రీరామ్" నినాదాలతో ర్యాలీ నిర్వహించడం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కట్టు రవీందర్, మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమాప్రవీణ్ రెడ్డి,మామిడి పల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు, మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రమ్ రెడ్డి,నాయకులు రఘు పతి రెడ్డి, ఆశ్రఫ్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,వినోద్,కిరణ్ గౌడ్,కారే శ్రీకాంత్,ప్రభాకర్,భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

రంగారెడ్డి 27 మార్చి (ప్రజాదర్బార్):– శ్రీరామనవమి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరాములవారి కళ్యాణంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అధర్మాన్ని నిర్మూలించి ధర్మాన్ని స్థాపిం చిన శ్రీరాముడి పవిత్ర జన్మదినం మనందరికీ ఆనందో త్సవం. ఆదర్శవంతమైన కుమారుడిగా, సర్వగుణ సంపన్నుడైన భర్తగా, కుటుంబ విలువలకు మార్గద ర్శకుడిగా శ్రీరాముడు మనందరికీ యుగయుగాలుగా మనకు ఆదర్శప్రాయుడు. ఆ దివ్య దంపతుల ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఇంటా సుఖసం తోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## "రామ" నామం ఎంతో మధురమైనది ఆడే గజేందర్...

# బోథ్ లో ఘనంగా శ్రీ రామనవమి...

బోథ్, ప్రజాదర్బార్, మార్చ్, 27:రామనామం ఎంతో మధురమైనదనీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జీ ఆడే గజేందర్ అన్నారు. బోథ్ పట్టణ కేంద్రంలోని రామాలయ దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించి, అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, "రామ" అనే రెండు అక్షరాలు ఎంతో మనోహరమైనవి, మధురమైనవి అని పేర్కొన్నారు. శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, ధార్మిక చింతనను



పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, సర్పంచ్ కుర్మె అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఓ పిఏసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, ఆత్మ డైరెక్టర్ రహిమొద్దీన్, కుచులపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు దాస్, నాయకులు సయ్యన్న, బోజన్న, నాగేందర్, బలిరాం, మొగలన్ యువ నాయకులు ఎండీ సద్దాం, అచ్యుత్ రెడ్డి, సన్నీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంబాగ్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైభవంగా శ్రీరాములోరి పెళ్లి వేడుక

రాజేంద్రనగర్ మార్చి 27(ప్రజాదర్బార్)అత్తాపూర్ రాంబాగ్‌లోని సుమారు 500 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తి పూర్వకంగా,వైభవంగా జరిగాయి.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు.వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించిన కళ్యాణం భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తింది.దాదాపు 1000 మంది భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కమిటీ సభ్యులు సమగ్ర ఏర్పాట్లు చేశారు.రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.కళ్యాణంతో పాటు నిర్వహించిన



అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయం అంతా "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగి,భక్తి వాతావరణం నెలకొ న్నది.రాజకీయాలకు అతీతంగా ప్రజలు, అధికారు లు,సేవా సంస్థలు కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

## బి ఆర్ ఎస్ పోరాటం.. రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభం.. పనులను పరిశీలించిన మాజీ మంత్రి జోగు రామన్న..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి27: స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు మున్సిపల్ ఎన్నికల లో గెలిచేందుకు వేసిన జిమ్మిక్కులో భాగంగా తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నామని ప్రజలను మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటంతోనే తిరిగి అవి ప్రారంభమయ్యాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే ఎంపీ ,ఎమ్మెల్యే బ్రిడ్జ్ పనులను ముందుకు సాగకుండా డ్రామాలు చేయడం జరిగిందని,రైల్వే అండర్ బ్రిడ్జ్ పనుల పరిష్కారానికి గత 23వ తేదీన బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి తాంసి బస్టాండ్ లో చేపట్టిన నిరసన కార్యక్రమం తో కేంద్ర రాష్ట్రాలు దిగివచ్చాయని ఆయన తెలియజేశారు అందులో భాగంగానే శుక్రవారం ప్రారంభించిన రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను మాజీ మంత్రి జోగు రామన్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.పనుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు సత్వరం అందుబాటు లో తేవాలని సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఎలక్షన్ ను దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేయించుకొని తీరా రైల్వే పనులను నిర్లక్ష్యం చేయడంపై స్థానిక ప్రజలు ఆగ్రహించారని అన్నారు. వారి పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ 23వ తేదీన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.దాని ఫలితంగా శ్రీరామనవమి రోజు ఈ పనులను ప్రారంభించుకోవడం ప్రజలకు శుభపరిణామం అన్నారు. పనులలో ఎలాంటి జాప్యం జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఇందులో పలువురు పార్టీ నేతలు నాయకులు పాల్గొన్నారు.



## నాగయ్య గూడెం గ్రామంలో వైభవంగా సీతారాముల కళ్యాణం..



ప్రజాదర్బార్, మోతె, మార్చి 27 మండల పరిధిలోని నాగయ్య గూడెం గ్రామంలో శ్రీరామనవమి శ్రీ సీతారాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి నాగయ్య గూడెం వివలాపురం గ్రామాలకు చెందిన భక్త జనం విశేషంగా అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. వేదమంత్రాల నడుమ గ్రామ పెద్దలు కే వాసుదేవరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 3 నగరాల్లో ఫుడ్ స్ట్రీట్స్...

వరంగల్ : తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీడ్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజనిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోంది.ఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజనిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం

# పాటిలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం - పట్టు వస్త్రాలు సమర్పించిన శేఖ్దార్ శ్రీనివాస్ దంపతులు



పటాన్ చెరు, మార్చి 27, (ప్రజాదర్బార్): పటాన్ చెరు మండల పరిధిలోని పాటి గ్రామంలో శుక్రవారం గ్రామ ఆలయాల కమిటీ అధ్యక్షుడు శేఖ్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శేఖ్దార్ శ్రీనివాస్, కవిత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పాటి గ్రామం జిహెచ్ఎంసి లో విలీనం తరువాత నూతనంగా ఆలయాల కమిటీని ఎన్నుకున్నారు. ఆలయాల కమిటీ తీర్మానం మేరకు చైర్మన్ దంపతుల సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖ్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాటి గ్రామంలో ఆనందోత్సవాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మున్నూరు లక్ష్మణ్, స్వామి గౌడ్, గ్రామ ఆలయాల కమిటీ ఉపాధ్యక్షులు కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కొత్త కుమార్, బలవంత్ రెడ్డి, ఏ.కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, కే.రాజు, జయరాం రెడ్డి, ఏన్.శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు, పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

## శ్రీరామ నామంతో మండలంలో ఉన్న అన్ని రామాలయాలు మారు మ్రోగిపోయినాయి.





అన్నపురెడ్డిపల్లి, మర్చి 27 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డి పల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామంలో గల కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం భక్తులు నడుమ ఆలయ అర్చకులు నరసింహా చార్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ భీమిరెడ్డి చెన్నారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేశారు.భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి ,ప్రియాంక, మందపాటి దామోదర్ రెడ్డి,మౌనిక ప్రత్యేక పూజలు చేశారు.కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 మందికి అన్నదానం చేశారు.సీతారాములు కళ్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన వజ్రాల పుల్లారెడ్డి, రామకృష్ణమ్మ దంపతలు సీతాదేవికి వెండి మెట్టెలు,బంగారపు మంగళ సూత్రాలు బహుకరించడం జరిగింది.అదేవిధంగా అన్నదాన కార్యక్రమం కోసం గ్రామంలో గల పలువురు ఆర్థిక సహాయం అందజేశారు.వారికి ఆలయ కమిటీ వారు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి,కమిటీ సభ్యులు, దుబాకుల, వన్నె చెన్నారావు వెంకన్న,తేజవత్ శ్రీను, సిద్ధు,వెంకట కృష్ణ,శేఖర్,మధు,అశోక్, పాల్గొన్నారు

# 15 ఏళ్ల అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

హైదరాబాద్: మీకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల వయసున్న అమ్మాయి లు ఉన్నారా? అయితే మీకో అలర్ట్. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం మీ అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను వేయించనుంది. రాష్ట్రంలో మొత్తం 4 లక్షల మందికిపైగా ఈ వయసు ఉన్న కిశోర బాలికలు ఉన్నారని గుర్తించారు. వీరందరికీ టీకాలు వేయనున్నారు. అసలు ఈ వ్యాక్సిన్ ఎందుకు వేయిస్తారు..మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 15 ఏళ్ల వయసున్న బాలికల కోసం కేంద్రంతో కలిసి ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని నిర్ణయిం చింది. ఈ వయసున్న బాలికలు రాష్ట్రంలో 4 .60 లక్షల మంది వరకు ఉంటారని అంచనా. వ్యాక్సినేషన్ చేపట్టడానికి ముందు మైక్రో ప్లానింగ్ సర్వే నిర్వహించనున్నారు. దీని ద్వారా ఈ వయసున్న అమ్మాయిలు స్కూళ్లలో ఎంత మంది ఉన్నారు, బయట ఎంత మంది ఉన్నారనే వివరాలను సమగ్రంగా సేకరిస్తారు.తెలంగాణలోని క్యాన్సర్ కేసులను పరిశీలిస్తే.. మహిళల్లో ఎక్కువ మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతుండగా.. ఆ తర్వాతి స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉంది. దీన్నే సర్వైకల్ క్యాన్సర్ అని పిలుస్తారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. మహిళలకు సోకే సర్వైకల్ క్యాన్సర్లలో 85 నుంచి 90 శాతం ఎ్ల హ్యూమన్ పాపిలోమా వైరస్ సోకుతుంది. అయితే ఇది సోకిన వెంటనే క్యాన్సర్ రాదు. వైరస్ సోకిన 10-15 ఏళ్ల తర్వాత మహిళల్లో క్యాన్సర్ బయటపడుతుంది. దీంతో అమ్మాయిలు యుక్త వయసులోకి వచ్చిన తర్వాత, లైంగిక జీవితాన్ని ప్రారంభిం చడానికి ముందు హెచ్‌పీవీ టీకాలు వేయిస్తే.. క్యాన్సర్‌ను అరికట్టడం లో మంచి ఫలితం ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ తొలి దశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు

# కొత్త చెరువు అలుగుకబ్జా ప్రాంతాన్ని పరిశీలించిన ప్రవీణ్ కుమార్

## అప్పారెడ్డిపల్లి లో స్వేరో సేవల పట్ల హర్షం

మాడ్గుల మార్చి27(ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన కొత్తచెరువు అలుగు ప్రాంతాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు అగ్ర వర్ణాలకు చెందిన వారు కబ్జా చేసిన ప్రాంతాన్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలో హైడ్రా పేరుతో నిరుపే దలకు చెందిన ఇండ్లను నిర్దాక్షిణ్యంగా తొలగి స్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో చేరడంతోపాటు హెచ్ఎండిఏ లేఅవుట్ పరిధిలోకి గ్రామాలను తీసుకున్న తరుణంలో చెరువులను, దేవాలయ భూములను, చిన్నపాటి కుంటలను రియల్ ఎస్టేట్ వ్యాపారులతోపాటు గ్రామాలలోని చోటామోటా లీడర్లు కబ్జా చేస్తున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని



అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో స్వేరో ద్వారా చేస్తున్న పలు సేవలను కొనసాగిస్తున్న వారిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తోట చంద్రయ్య, తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్, స్వేరో రంగారెడ్డి జిల్లా నాయకులు అప్పరెడ్డిపల్లి గ్రామ వార్డు మెంబర్ పులి కంటి శ్రీను, నాయకులు బన్న యాదయ్య, ఉడుతల సత్తయ్య తోట పాపయ్య తోట జంగయ్య పులికంటి శ్రీనివాస్ పల్లేటి రాములు పల్లేటి నరసింహ వరికుప్పల సత్తయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;నడిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి, కోదండ రామస్వామి దేవాలయంలో రాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ, వరదాచార్యులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. రాముల వారి కళ్యాణంలో ముస్లిం సోదరులు పాల్గొని మామిడి తోరణాలు కట్టి కుల మతాలకతీతంగా పండుగ జరుపుకోవడం సంతోషదాయకమని భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కేంద్ర సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,ఆలయ అభివృద్ధి కమిటీ పందిరి వెంక టరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల వీరబాబు, కోశాధికారి కొప్పుల శేఖర్ రెడ్డి, భువనగిరి ఉపేందర్, వందనపు సూర్య ప్రకాష్ రావు, కొండా వెంకట సత్యనారాయణ గుప్తా, దివ్య శనివాసరావు, గజ్జ అప్పారావు, రావు, వెంకటరత్నం, ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఆలయ పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఘనంగా సీతారాముల కళ్యాణం

నల్లగొండ మార్చి 27 (ప్రజాదర్బార్)నల్లగొండ రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయం గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీరామనవమి ని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వైకుంఠ దర్శనం, ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని, నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే, దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# 31న 'వాయిస్ ఆఫ్ ది నేషన్' ఆవిష్కరణ



హైదరాబాద్, మార్చి 27 (ప్రజా దర్బార్) : బజాజ్ ఫిన్‌సర్వ్ తన డిజిటల్ ఆధారిత సంగీత ప్రతిభా వేదిక 'బజాజ్ ధూనివర్స్' గ్రాండ్ ఫినాలేను మార్చి 31న ముంబైలో నిర్వహించనున్నట్లు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్ అధ్యక్షుడు మనవ్ మియాన్వాల్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకులు శంకర్–ఎహ్సాన్–లాయ్ సమక్షంలో 'వాయిస్ ఆఫ్ ది నేషన్'ను ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. గత ఆరు నెలల్లో బజాజ్ ధూనివర్స్ విశ్వసనీయమైన, సాంకేతిక ఆధారిత సంగీత ప్రతిభా అన్వేషణ వేదికగా నిలిచిందని చెప్పారు. మెట్రో నగరాల నుంచి దూర ప్రాంతాల వరకు 60 వేల మందికి పైగా అభ్యర్థులు ఆడియో, వీడియో సమర్పణల ద్వారా ఆడిషన్‌లో పాల్గొని, శంకర్–ఎహ్సాన్–లాయ్ దృష్టికి వచ్చారని తెలిపారు. గ్రాండ్ ఫినాలేలో శంకర్–ఎహ్సాన్–లాయ్ ఎంపిక చేసిన 10 మంది ఫైనలిస్టులు, ఒక వైల్డ్‌కార్డ్ అభ్యర్థి ప్రత్యక్ష ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

# మంత్రికి జాతర ఆహ్వాన పత్రిక అందజేత

బెజ్జంకి,మార్చి 27(ప్రజాదర్బార్): మంత్రికి బెజ్జంకి జాతర ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో మార్చి 25 నుండి ఏప్రిల్ 9 వరకు జరిగే జాతర మహోత్సవాలకు రావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం జాతర ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ ఆలయ కమిటీకి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,రావుల నర్సయ్య,దోనే వెంకటేశ్వర్లు,ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుగ్గిళ్లలో కొండచిలువ కలకలం.. భయాందోళనలో రైతులు



బెజ్జంకి,మార్చి 27(ప్రజాదర్బార్): మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొండ చిలువ కలకలం రేపింది.గ్రామంలోని చెక్ డ్యాం వద్ద సుమారు 7 అడుగుల కొండచిలువ స్థానిక రైతుకు శుక్రవారం కనిపించింది.నిత్యం పంట పొలాలకు రైతులు వెళ్ళే దారిలో కొండచిలువ సంచారంతో స్థానిక రైతులు భయాందోనలకు గురౌతున్నారు.ఒక్క కొండచిలువ కాకుండా మరిన్ని కొండచిలువలు చెక్ డ్యాం ఆవరణలో ఉండే అవకాశం ఉందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యాం పరిసర ప్రాంతంలో తనిఖీలు చేపట్టాలని స్థానిక రైతులు కోరారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

చౌటుప్పల్ మార్చ్ 27 (ప్రజా దర్బార్ ) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా, సీత రామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవంలో... స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు దంపతులను శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, బాలు మహేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, ఆలే శ్రీలత చిరంజీవి, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణ, శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిలివేరు నరసింహ, ఉపాధ్యక్షులు అంతటి బాలరాజు గౌడ్, ఇప్ప వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేతరాజు శ్రీకాంత్, కార్యదర్శి చికూరి సాయి, సహాయ కార్యదర్శి, చంద్రకాంత్, కోశాధికారి గుండెబోయిన వేణు యాదవ్, గౌరవాధ్యక్షులు కెతరాజు అచ్చయ్య, సద్గుణాచారి, మరియు నాయకులు ముసుకు శ్యాంసుందర్ రెడ్డి, పందుల రాజేష్, బత్తుల బద్రి, కొయ్యడ గాలయ్య,ఏదుళ్ళ అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వేణు రెడ్డి నవీన్ రెడ్డి,బోడ్డు ముత్యం, శ్రీను, పోలోజు గోవిందా చారి, బాలగోని వెంకటేశం, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, చీకూరి ఇదయ్య, రావుల స్వామి, కందుల వెంకటేశం, జనగాం సురేష్, లింగస్వామి, దాకోజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ జీఎస్టీఏటీ ఉపాధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి

హైదరాబాద్, మార్చి 27 (ప్రజా దర్బార్) : ప్రస్తుతం విజయవాడ బెంచ్‌లోని గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(జీఎస్టీఏటీ)లో జ్యుడీషియల్ మెంబర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ బెంచ్‌లకు వైస్ ప్రెసిడెంట్లను నియమించే ప్రక్రియలో భాగంగా, భారత రాష్ట్రపతి ఈ కీలక నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు చెప్పారు. ట్రిబ్యునల్ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, ఈ ఉత్తర్వుల ప్రకారం దేశ వ్యాప్తంగా ఉన్న 22 మంది జీఎస్టీఏటీ జ్యుడీషియల్ సభ్యులను ఆయా రాష్ట్ర బెంచ్‌లకు వైస్ ప్రెసిడెంట్లుగా నామినేట్ చేయడం జరిగిందన్నారు. తద్వారా ద్వారా జీఎస్టీఏటీ బెంచ్‌ల పనితీరును మరింత సులభతరం, రాష్ట్ర స్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేయడం తోపాటు జీఎస్టీ వివాదాలను వేగంగా పరిష్కరించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ నియామకం ద్వారా పరోక్ష పన్నుల వ్యవహారాల్లో న్యాయ పరిపాలన మరింత ప్రభావవంతంగా సాగుతుందని అన్నారు. అలాగే జీఎస్టీ విధానంలో



అప్పిలేట్ యంత్రాంగం సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.

# భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం


దేవరకొండ మార్చి 27 (ప్రజా దర్బార్)దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహార చెక్కులను ఈరోజు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు.చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కాల గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 73 పరిధిలో భూములు కోల్పోయిన 15 మంది రైతులకు మొత్తం రూ. 3 కోట్ల 4 లక్షల 50 వేల విలువగల చెక్కులను అందజేసి మాట్లాడారు.ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోందని, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు.రైతులు అందుకున్న నష్టపరిహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు.ప్రాజెక్టుల కారణంగా భూములు



కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుతో పాటు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు శాశ్వత సాగునీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు ముచ్చర్ల గిరి, పవన్, వెంకటయ్య గౌడ్, చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, వర్కాల సర్పంచ్ కుర్మేటి పుష్పలత ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 3 జిల్లాలో 6 అర్బన్ ఫారెస్టులు

హైదరాబాద్, : తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాలల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు ఆరోగ్యకర మైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో 6 అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్‌లల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతిలో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, చేయనున్నారు.ఆదిలాబాద్, ఇక మంచిర్యాల చెన్నూర్‌లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ ?మల్కాజ్‌గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో.. 14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున.. రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1),కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.



## తూర్పుగూడెం గ్రామంలో అంగ రంగ

# వైభవంగా సీతారాముల కల్యాణం

తుంగతుర్తి (ప్రజాదర్బార్) మండల కేంద్రంలోని తూర్పుగూడెం కరివిరాల గ్రామాలలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు ,రాములోరి కల్యాణ వేడుక కనుల పండుగగా నిర్వహించారు .రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.ముల్లోకాలు మురిసేలా సీతారాముల కల్యాణం లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం తూర్పుగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా సాగింది. కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్మణ ఘట్టం ప్రారంభమై మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోపవితర ణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. పలు అభరణాలను స్వామి, అమ్మ వారికి అలంకరించారు. బాజా భజంత్రీల మారుమోగుతుండగా జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభసన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్ల వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి, భారీగా వచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నవారు.సర్పంచ్ దాసరి ఎలమ్మ శ్రీను,ఉపసర్పంచ్ కళ్యాణ్,గుజ్జ యుగేందర్ రావు, పోలేపాక రామచంద్రు,గుండగాని సుధాకర్,జలగం వెంకన్న,తొట్ల శ్రీనివాస్,గోపాల్,మల్లయ్య,సన్నాయిల రాము,లక్ష్మణ్, గుండగాని శ్రీనివాస్,తాళ్లపెల్లి మల్లయ్య,గుండ్ల వెంకన్న,రమేష్,గుండగాని కొమరెల్లి,మడిపెద్ది యాకయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంచినీటి మోటర్ ను ప్రారంభించిన మైనంపల్లి సర్పంచ్



దేవరకొండ మార్చి 27 (ప్రజా దర్బార్)దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం హెచ్ ఆర్ డి కాలేజ్ గేట్ వద్ద ఉన్న ప్రజలకు సౌకర్యార్థం కోసం మంచినీటి నూతన మోటర్ ను ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు స్థానిక మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు నాయక్, వార్డు సభ్యులు కొర్ర కిషన్ నాయక్, కొర్ర బద్దు సునీత, కొర్ర లక్ష్మీ ప్రశాంత్,పులిజాల సంతోష వెంకట్, పులిజలా నాగరాజు. వడిత్య స్నేహ వినోద్, లైన్ మెన్ శివ గ్రామస్థులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రాములోరి కళ్యాణం..

## - ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు-అశేషంగా తరలివచ్చిన భక్తజనం





ములుగు,మార్చి 27(ప్రజాదర్బార్): శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం జిల్లా వ్యాప్తంగా కన్నులపండుగా జరిగింది. ప్రధాన ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు సీతారాములకు చెరోవైపు ఉండి పెళ్లి తంతు నిర్వహించారు. ములుగులోని ఎస్?బీఐ రోడ్డులో గల కోదండ రామాలయంతోపాటు హనుమాన్? నగర్? లోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం (శ్రీక్షేత్రం)లో శ్రీరాముడు, సీతమ్మతల్లి పెండ్లికొడుకు, పెండ్లికూతురులా ముస్తాబు చేసి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపించారు. వేదపండితులు పొడిశెట్టి శేషాచార్యులు, డాక్టర్? సముద్రాల శ్రీనివాసాచార్యుల వేద మంత్రోత్సాల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరాం, సీతాసమేత రామచంద్ర స్వామీకి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు. అనంతరం బెల్లం పానకం, పప్పు పంపిణీ చేశారు. ఆల యాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ములుగు వీధుల్లో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్షేత్రం ఆలయ అధ్యక్షుడు గంద్రకోట కుమార్?, మున్సిపల్? చైర్? పర్సన్? చింతనిప్పులు చంద్రకళ భిక్షపతి, కౌన్సిలర్లు గంద్రకోట వాణి, బైకాని అనూష, బైకాని సునీత , రేసోజు పద్మ,గుంటోజు పావని, ఆలయ కమిటీ సభ్యులు కొత్తపల్లి బాబురావు, ఓదెల రమేష్ డాక్టర్ సుతారి సతీష్?, సల్వాల శ్రీను, ఒజ్జల లింగన్న, బైకాని సాగర్?, గంధం విజేందర్?, మహేందర్?, యిమ్మడి రాకేష్ యాదవ్ , నూనె భిక్షపతి, ఇమ్మడి రమేష్, కొత్తకొండ రమేష్, కాపిడి ప్రభాకర్ , గొర్రె అంకుసు , శీలం వేణు, నన్నే వేణ లింగన్న, సుర రఘు, బైకానీ రాజశేఖర్ ,భూషవేన రమేష్, నరిగే చంద్రమౌళి,గుండెవేన రమేష్, గుర్రం సాయి, దిడ్డి రాజకుమార్, అక్కినపల్లి ఓం ప్రకాష్,జల్ల కొమురయ్య,సూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణ వేడుకలో రామన్న ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామాల మూడుగుళ్ల హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో సిరిసిల్ల నియోజకవర్గం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఆలయంలో శ్రీ సీతారాములను దర్శించుకొని మొక్కుకున్నారు. ఆలయానికి చేరుకున్న కేటీఆర్‌కు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, చీటీ నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావులు స్వాగతం పలికారు.

## అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సోక్కుల మోహన్ రెడ్డి

యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 27 (ప్రజాదర్బార్)తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, గొల్లగూడెం గ్రామాల్లో శ్రీ రామనవమి పురస్కరించుకొని రెండు గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త, పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లెపహాడ్ సర్పంచ్ పాంగల పవనీత బాలకృష్ణ, గొల్లగూడెం సర్పంచ్ ధరావత్ రమేష్, జూపల్లి కనకరాజు, దాసరి శ్రీశైలం, దాసరి బాలరాజు, అల్వాల నరసింహ,ఉప సర్పంచ్ పోరం అధ్యక్షుడు బబ్బూరి సాయికుమార్ గౌడ్ ,మైలారం శ్రీనివాస్ ,వార్డ్ మెంబర్ గూడ శ్రీలత రాజిరెడ్డి ,కర్ణాకర్, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్ హరినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ ,యాదగిరి గౌడ్ ,రజినీకాంత్ గౌడ్, కిషోర్ గౌడ్ ,అరవింద్ గౌడ్ లక్ష్మీకాంత్ గౌడ్ ,భరత్ గౌడ్ ,శేఖర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు



# కమనీయం రాములోరి కళ్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తులు- ఘనంగా ఆలయ 33 వ వార్షికోత్సవం- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి- హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి,- డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్-బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్







కౌడిపల్లి మార్చి 27. (ప్రజాదర్బార్ ) మండల కేంద్రమైన కౌడిపల్లిలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయ రామాలయంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది స్థానిక సర్పంచ్ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మాజీఎమ్మెల్యే ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల మదన్ రెడ్డి సతీమణి సుజాతమ్మ  ఆలయ పూజారి ఫణీంద్ర శర్మ పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ ,సుమన్ శర్మ ,రాముల వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిపించారు. గ్రామ హనుమాన్ మందిరం నుండి స్వామివారిని కేరళ వాయిద్యాలతో టపాకాయలు కాలుస్తూ భారీగా భక్తులతో భజన కీర్తనలు ఆలపిస్తూ ఎదుర్కోలు నిర్వహించారు.

అనంతరం రామాలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం జరిపారు . ఉదయం ఆలయం లో సీతారామచంద్రస్వామి లకు పంచామృత అభిషేకం, గంద పుష్పాలంకరణ, గణపతి పూజ, పుణ్య వాచనం మంటప ఆరాధన, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట ఎదుర్కొల్లు, ధ్వజారోహణం నిర్వహించి కళ్యాణం చేశారు. ఈ కళ్యాణం తిలకించేందుకు నర్సాపూర్ ప్రాంతం నుండి వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు స్వామివారికి .మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సుజాతమ్మ దంపతులు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ కావ్య దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాములోరి కల్యాణంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి  జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి , నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ ,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్ శ్రీరామనవమి పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు వెల్మ కన్నా బాల వీర హనుమాన్ ఆలయంలో మహమ్మద్ నగర్ ,రాజీపేట గ్రామాలలో  శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకాగా నిర్వహించారు రాముల వారి కళ్యాణానికి విచ్చేసిన ప్రముఖులను అతిథులను   కళ్యాణ నిర్వహకులు ఘన స్వాగతం పలికి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల స్వామి వారి కృప కటక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. కౌడిపల్లి భజన మండలి ఆధ్వర్యంలో ఆలయంలో భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో  ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ వార్డు సభ్యులు లక్ష్మీ శరత్, దేవేందర్, ప్రశాంత్ , మురళి నాయక్, బొంతమ్మ సంగప్ప ,మక్బుల్,మాధవి మహేష్, డా,,పురుషోత్తం,  ఆర్యవైశ్య సంఘం నాయకులు ,కౌడ శ్రీనివాస్ గుప్తా,  ఉడుత రాజు గుప్తా,  మటూరి శాకయ్య, బుజరం పెట్ మల్లేష్, నాండ్ల వెంకటేష్ గుప్తా,,  రమేష్ గౌడ్ ,కుర్మ లక్ష్మణ్ , కిషోర్ గౌడ్,బచ్చలి నాగరాజు, సుధాకర్ ,డా, దుర్గేష్ ,శ్రీకాంత్, దర్జీ చంద్రం, రమేష్ ,దుర్గా గౌడ్, లక్ష్మణ్,సత్యనారాయణ గౌడ్, శేషగిరిరావు, అశోక్ ,గుండయ్య, శ్రీనివాస్ యాదవ్ ,తిరుమలేష్,  యాదవ్, ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్,  ,సంజీవ్ ,నరేందర్ ,డా,,రవి, రాజా శేఖర్ , సర్పంచ్ ఎల్లం తిరుపతి రెడ్డి ,యశోద బాలకృష్ణ, ధనలక్ష్మి శేఖర్, మాజీ సర్పంచులు కాంతారావు శ్యాంసుందర్, ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన  భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన చలమల్ల

చౌటుప్పల్ మార్చ్ 27 (ప్రజా దర్బార్ ) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా, స్వామివారి కల్యాణోత్స వంలో పాల్గొని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, ఆలే శ్రీలత చిరంజీవి, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణ, శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిలివేరు నరసింహ, ఉపాధ్యక్షులు అంతటి బాలరాజు గౌడ్, ఇప్ప వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేతరాజు శ్రీకాంత్, కార్యదర్శి చికూరి సాయి, సహాయ కార్యదర్శి, చంద్ర కాంత్, కోశాధికారి గుండెబోయిన వేణు యాదవ్,



గౌరవాధ్యక్షులు కెతరాజు అచ్చయ్య, సద్గుణాచారి, మరియు నాయకులు ముసుకు శ్యాంసుందర్ రెడ్డి, ,ఏదుళ్ళ అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వేణు రెడ్డి నవీన్ రెడ్డి,బోడ్డు ముత్యం, శ్రీను, పోలోజు గోవిందా చారి, బాలగోని వెంకటేశం, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, చీకూరి ఇదయ్య, రావుల స్వామి, కందుల వెంకటేశం, జనగాం సురేష్, లింగస్వామి, డాకోజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన చలమల్ల

చౌటుప్పల్ మార్చ్ 27 (ప్రజా దర్బార్ )చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా, స్వామివారి ల్యాణోత్సవం లో పాల్గొని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, ఆలే శ్రీలత చిరంజీవి, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణ, శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిలివేరు నరసింహ, ఉపాధ్యక్షులు అంతటి బాలరాజు గౌడ్, ఇప్ప వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేతరాజు శ్రీకాంత్, కార్యదర్శి చికూరి సాయి, సహాయ కార్యదర్శి, చంద్రకాంత్, కోశాధికారి గుండెబోయిన వేణు యాదవ్, గౌరవాధ్యక్షులు కెతరాజు అచ్చయ్య, సద్గుణాచారి,  మరియు నాయకులు ముసుకు శ్యాంసుందర్ రెడ్డి, ,ఏదుళ్ళ అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వేణు రెడ్డి నవీన్ రెడ్డి,బోడ్డు ముత్యం, శ్రీను, పోలోజు గోవిందా చారి, బాలగోని వెంకటేశం, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, చీకూరి ఇదయ్య, రావుల స్వామి, కందుల వెంకటేశం, జనగాం సురేష్, లింగస్వామి, డాకోజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి- ఎస్ఐ సందీప్ రెడ్డి




చింతలపాలెం ప్రజాదర్బార్ సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దొండపాడు గ్రామంలో చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు, కార్మికులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు భద్రత నియమాలు పాటించాలని,ద్విచక్ర వాహనంపై ప్రయాణిం చేటప్పుడు హెల్మెట్ ధరించాలని ,తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని, ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని పోలీస్ శాఖ తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రోడ్డు ప్రయాణికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

## వసంత కుమారి సంయుక్త సంచాలకులు

జహీరాబాద్ మార్చ్ 27 (ప్రజాదర్బార్) సకాలంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకురాలు వసంత కుమారి అన్నారు. జహీరాబాద్ పట్టణ పరిధిలోని పశువుల ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం నాడు జరిగిన జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టికాల కార్యక్రమంలో భాగంగా పశువుల యజమానులకు (రైతులకు) పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచిత టీకాలు వేయు కార్యక్రమమును జిల్లా లోని పశువుల యజమానులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామంలోను నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు ఉచిత టీకాలను వేయడం జరుగుతుందన్నారు. పశువుల యజమానులు ఆవు జాతి గేదే జాతి పశువులకు ఉచిత టీకాలను వేయించి గాలికుంటు వ్యాధి రాకుండా తమ పశువులను కాపాడుకోవాలన్నారు.పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా వాటిని




ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చన్నారు. సకాలంలో టీకాలు వేయించడం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రైతులకు ఆర్థిక నష్టం కలగకుండా ఉంటుందన్నారు. గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వ్యాధి. దీని నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. అనంతరం ప్రాంతీయ సహాయ సంచాలకులు ప్రభాకర్ లతో కలిసి రైతులకు పశుగ్రాస గడ్డి విత్తనాలు,పశువుల ఎదుగుదల నిమిత్తం మినరల్ మిక్చర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు ఆదిత్య వర్మ, పశు వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి, ముస్తాజాబ్, సునీల్ దత్, గణేష్, పాండ్యన్, అజింక్య, పశు వైద్య సహాయకులు, శివకుమార్ స్వామి, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## బస్తపూర్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం

చేవెళ్ల,మార్చి 27 (ప్రజాదర్బార్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం బస్తపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శుక్రవారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పి మాణిక్య రెడ్డి దంపతులు పీ బుచ్చిరెడ్డి దంపతులు పి సుధాకర్ రెడ్డి దంపతులు బి నాగరాజు దంపతులు కే కృష్ణారెడ్డి దంపతులు డి అంజయ్య దంపతులు ఎన్ మానేయ దంపతులు డి మల్లేష్ దంపతులు మీ శివరాజ్ దంపతులు పి రాజా వర్ధన్ రెడ్డి దంపతులు కలిసి స్వామివారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ పూజారులు సంప్రదాయబద్ధంగా కళ్యాణ వేడుకను నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు భక్తి పరవశంతో పాల్గొన్నారు. కార్యక్రమానికి గ్రామస్థులు,భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తాళ్ళ వెళ్ళంలలో ఘనంగా శోభయాత్ర

చిట్యాల మార్చి 27 (ప్రజాదర్బార్) చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆరెగూడెం,పెద్ద కాపర్తి,బొంగోని చెరువు,మొరు సుగూడెం, ఉరుమడ్ల,తాళ్ల వెల్లంల,గ్రామాలలో శ్రీరామనవమి సందర్భం గా పలు ఆలయ పురోహి తులు అర్చక తత్వంలో శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహించారు. పలు అలయాలు శ్రీ రామనామ స్మరణతో మర్మోగిపో యాయి. ఈ సందర్బంగా ఉరుమడ్ల గ్రామంలో కోనేటి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. తాళ్ళ వెళ్ళంల గ్రామంలో సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గ్రామ మాజీ ఏకగ్రీవ సర్పంచ్



వడ్డేపల్లి శ్రీశైలం సరిత దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో ఊరేగింపు ప్రధానికి సాదర స్వాగతం పలికారు. ఆరేగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యాం సుందర్, సర్పంచ్ మిర్యాల వెంకటేశం,బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ, ఉపసర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, తాళ్లవేల్లంల సర్పంచ్ సురేష్,మొరుసుగూడెం ఉపసర్పంచ్ బెల్లం కొండ రఘు, మోర్సుగూడెం ఆలయ అర్చకులు నాగా ర్జున సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు.

# గోడుకొండ్లలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం:భారీగా తరలివచ్చిన భక్తజనం

చింతపల్లి మార్చ్ 27 ప్రజాదర్బార్ :చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పుణ్యకార్యాన్ని దర్శించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పండితుల వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన దేవాలయం అందరినీ ఆకట్టుకుంది.వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అల్వాల జంగయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించడం తమ లక్ష్యమని తెలిపారు.గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.



## బండ లింగాపూర్ లో కన్నుల పండువగా శ్రీ తారామచంద్ర స్వామి వారి కళ్యాణం



మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం కన్నుల పం డుగగా జరిగింది. సర్పంచ్ కనగం దుల లక్ష్మీ సంజీవ్ దంపతులు ఇట్టెడి వెంకటేష్ దంపతులు సుతారి సత్యం దంపతులు ముధం శివ దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొనడం జరిగింది. ఈ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో మెట్పల్లి కౌన్సి లర్లు మీనా సుఖేందర్ గౌడ్ మాసుల ప్రవీణ్ మరియు ఏషాల సుశీల మరియు సీతారామ చంద్ర స్వామి భక్తులు రేండ్ల రాజన్న, మాజీ సర్పంచ్ జంగా గంగ స్వామి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది.

## ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మేడిపల్లి ఎస్ఐ ఎం.శ్రీధర్ రెడ్డి

మేడిపల్లి /జగిత్యాల / మార్చి 27 (ప్రజాదర్బార్)ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ అయ్యే విధంగా, బాధితులకు పోలీసులు అండగా ఉండాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వినూత్నంగా ఏర్పాటుచేసిన ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ విధానంను, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో మేడిపల్లి పోలీసు లు అమలు చెయ్యడం జరిగింది. వివరాల్లోకి వెళితే, మేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన ఆలకుంట కవిత, (30) సం అనునామెకి వర్ధన్నపేట కి చెందిన తిరుపతి అనే వ్యక్తితో కొన్ని సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. కూలి పని నిమిత్తం తిరుపతి తన భార్యను తీసుకొని అత్తగారింటికి 3 నెలల క్రితం పోరుమళ్ళకి వచ్చి ఉంటున్నాడు. కొన్ని రోజుల నుంచి తన భార్య కవిత ఫోన్లో ఎవరితోనో మాట్లాడుతుందని అనుమానం పెంచుకొని, అక్రమ సంబంధం పేరుతో తరచూ గొడవ పడుతుండేవాడు. తేదీ 26.03.2026 రోజున రాత్రి తన భార్య తన తల్లి ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఆమెతో గొడవ పడి తన వెంట తెచ్చుకున్న కత్తి తో ఆమె మెడపై,కుడి చేతిపై పొడవగా బంధువులు ఆమెను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారనే సమాచారంతో ఎస్ ఐ ఎం.శ్రీధర్ రెడ్డి అదే హాస్పిటల్ లో ఆమె తో అక్కడే దరఖాస్తు తీసుకొని ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు



# ఎడారి చెమట చుక్కలకు విలువ ఇవ్వండి

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్

జగిత్యాల ప్రతినిధి మార్చ్ 27 (ప్రజా దర్బార్) గల్ఫ్ లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక బడ్జెట్ అవసరమని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షు డు బత్తిని రాజాగౌడ్ దుబాయ్ నుండి ఫోన్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు,సంవత్సరానికి 18 వందల కోట్ల ఆదా యం గల్ఫ్ కార్మికులు ఇస్తున్నారు అని అన్నారు కానీ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి,రాష్ట్ర బడ్జెట్ లో ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్రభుత్వ పెద్దలకు మనసు రావడం లేదా అని రాజాగౌడ్ ప్రశ్నించిండు.గల్ఫ్ నుంచి తెలంగాణకు భారీగా విదేశీ మారకం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నది.గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు ఇవ్వాలి..? అనేవారికి సూటి ప్రశ్న ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.20 వేల చొప్పున ప్రతినెలా 3 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారు.ఈ విధంగా ఏడాదికి 36 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోకి వచ్చి చేరుతున్నాయి.ఈ డబ్బు వినియోగంలోకి వచ్చి,కనీసం 5 శాతం స్థానిక పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు,సంవత్స రానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమాకూరుతుంది. గల్ఫ్ కార్మికులు తెలంగాణకు నెలకు 3,000 కోట్లు ఏడాదికి 36,000 కోట్లు విదేశీ మారకం పంపిస్తున్నారు. ఈ డబ్బు వినియోగంతో కనీసం 5% పన్నుల రూపంలోరాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు సంవత్సరానికి ?1,800 కోట్ల ఆదాయం వస్తోంది.ఇంత భారీగా ఆదాయం ఇస్తున్న 15 లక్షల మంది గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 1,000 కోట్లు కేటాయించాలంటే ప్రభుత్వ పెద్దలకు ఇంకా మనసు రావడం లేదు ఇది దయ కాదు మా హక్కు అని రాజాగౌడ్ అన్నారు



కావున వెయ్యికోట్లతో ఎన్ఆర్ఐ పాలసీతో కూడిన గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేసి గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు

## కురుమ సంఘం ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

మెట్పల్లి టౌన్ మార్చి 27 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశా ల్లోకోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కురుమ సోదరుల సాంప్రదాయాల పండుగలపై ఇటీవల బీరప్ప స్వామి పండుగలో కేసు జరిగిన దృశ్య అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి మంత్రివర్గ దృష్టికి రాష్ట్ర తెలంగాణ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా కేసును ఉపసహరించుకోవాలని ముఖ్యమంత్రిని కోరిన ప్రియతమా నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఫ్లెక్సీ ఫోటోకు మెట్పల్లి పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం కురుమ సంఘం అధ్యక్షులు కోరే రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుమ సాంప్రదా యాలపై అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడి అందరి మనోభావాలు అర్థం చేసుకునేలా ప్రతి ఒక్క కుల సంప్రదాయ పండుగలకు ఆటంకం కలగకుండా ఉ ం డాలనే ఉద్దేశంతో అందరిని అన్ని వర్గాలకు తెలియ



జేసినట్టు అలాగే మా కురుమ సంప్రదాయ పండుగ జరిగిన సంఘటనను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో మాట్లాడినందుకు ఆయనకు కురుమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కోరే రమేష్ రాష్ట్ర నాయకులు కోట రమేష్ కోట కోటమహేష్ కోట సురేష్ కోట కుమార్ కోరే భూమయ్య కోరే జైపాల్ గద్దం మల్లేష్ కోట నరసింహులు కోట ప్రసాద్ కోరే నరేష్ సిరా గంగారం కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

మహబూబ్ నగర్ : కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి త్వరలోనే పర్యావరణ అనుమతులు లభించే అవకాశం ఉంది. రూ.4,885 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని పలు మండలా లకు సాగు నీరు అందించనున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకానికి పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం ఉంది. దీనికోసం రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి హైదరాబాద్లో సోమవారం సమావేశ‌మైంది. గతంలో జరిగిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలను పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎత్తిపో తల పథకం పూర్తయితే.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కోస్గి, నారాయణపే ట, దౌల్తాబాద్,బొంరాస్‌పేట, కొడంగల్, ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, మద్దూర్, దామరగిద్ద మండలాల్లోని భూములకు సాగు నీరందుతు ంది.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మునగాల, మార్చి 27(ప్రజా దర్బార్) మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మునగాల మండల కేంద్రములో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ చార్యులు వారణాసి కిషోర్ కుమార్. చేతుల మీదుగా గ్రామంలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అమిత. దంపతులు. కాసర్ల వెంకటేశ్వర్లు.దంపతులు పీఠనమైన కూర్చుని కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీరాముడి పరిపాలన అయిన రామరాజ్యం ప్రజలకు ఆదర్శమని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సుభిక్ష జీవనానికి అనేక సంక్షేమ పథకాలు,సంస్కరణలు అమలు చేస్తున్న ప్రభుత్వం ప్రజా కేంద్రిత పరిపాలన



అందిస్తోందని తెలిపారు. కళ్యాణ మహోత్సవాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలిచింది. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు సీతారాముల కళ్యాణం వైభోగంగా జరిగాయి. శ్రీ రామనవమి పర్వదినం మనకు ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను గుర్తు చేస్తుంది. సమాజంలో పరస్పర సహకారం, సామరస్యం పెంపొందిం చుకోవడం ద్వారా నిజమైన రామరాజ్యా న్ని నిర్మించుకోవచ్చని పెద్దలు సూచిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు.వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీరామనవమి వేడుకలు

చిట్యాల మార్చి 27 (ప్రజా దర్బార్)చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు దవళతాబాద్ వాసుదేవ శర్మ అర్చకతత్వంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.

అనంతరం, సీతారాముల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు, పుష్ప, గంధాలతో అలంకరించారు. మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీతా రమేష్ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య సీతారాముల మంగళ సూత్రధారణ ఘట్టాన్ని అశేష జనవాహిని భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయం ముఖ ద్వారం వద్ద ఏర్పాటుచేసిన గోపురాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నిర్వాహకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి



చేసిన ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. అనంతరం పదో వార్డు అంబేద్కర్ నగర్ లో శ్రీరామనవమి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్,శివాలయం గుడి చైర్మన్ రంగ వెంకన్న,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, కోనేటి ఎల్లయ్య, కుక్కల మోహన్, జేరిపోతుల సత్యనారాయణ, బొబ్బలి సందీప రామ్ రెడ్డి,గాలి యాదమ్మ లింగయ్య, నాగిల్ల సుధాకర్, షబానా అజీమ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పందిరి శ్రీనివాస్, జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, వనమా వెంకటేశ్వర్లు, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్,దాసరి నరసింహ,దాసరి వెంకటేశం, ఖమ్మంపాటి సతీష్,తీగల కిరణ్, మంచాల గణేష్, మెట్టు మనోహర్,సళ్ళ రాజు, కళ్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

చిట్యాల మార్చ్ 27 (ప్రజాదర్బార్)చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరెగూడెం,పెద్దకాపర్తి,బొంగోని చెరువు, మొరుసుగూడెం,ఉరుమడ్ల,తాళ్ల వెల్లంల,గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా పలు ఆలయ పురోహితులు అర్చకతత్వంలో శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోత్తకంగా నిర్వహించారు.పలు అలయాలు శ్రీ రామనామ స్మరణతో మర్మోగిపోయాయి.ఈ సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో కోనేటి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తాళ్ళ వెళ్ళంల గ్రామంలో సాయంత్రం స్వామి అమ్మవార్ల





ఉత్సవ విగ్రహాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గ్రామ మాజీ ఏకగ్రీవ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం సరిత దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో ఊరేగింపు ప్రధానికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆరేగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్,సర్పంచ్ మిర్యాల వెంకటేశం,బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ, ఉపసర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, తాళ్లవేల్లంల సర్పంచ్ సురేష్,మొరుసుగూడెం ఉపసర్పంచ్ బెల్లంకొండ రఘు, మొర్సుగూడెం ఆలయ అర్చకులు నాగార్జున సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన రాకేష్ రెడ్డి



ఆర్మూర్ మార్చి 27( ప్రజా దర్బార్ ) ఆర్మూర్ పట్టణ కేంద్రం లో 15 ఎకరాలలో ఇంటిగ్రేట్ బస్సు స్టాండ్ మరియు బస్సు డిపో నిర్మిచాలని అదే విధంగా నందిపేట్ మండల బస్సు డిపో డిమాండ్ పరిష్కరించి డిపో ఏర్పాటు చేయాలని అలాగే నందిపేట్ బస్సు స్టాండ్ ఆధునికరిచాలని మరియు నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి అదనంగా ట్రిప్పులు పెంచాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి పోనం ప్రభాకర్ గౌడ్ సానుకులంగా స్పందించారని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు.

## డంపింగ్ యార్డు అంశాన్ని సీఎం దృష్టి తెస్తా:మంత్రి పొన్నం

హుజూరాబద్, మార్చి 27:హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి – రంగాపూర్ శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డును రద్దు చేయాలనే డిమాండ్‌పై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ?శుక్రవారం ఇల్లంతకుంట శ్రీ సీతారాముల స్వామి దేవస్థానానికి వెళ్తున్న మంత్రి, హుజూరాబాద్ అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి మేరకు కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ డంపింగ్ యార్డు విజ్ఞప్తిని పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్ వర్దినేని రవీందర్ రావు, అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు పలకల ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, అఖిలపక్ష కమిటీ నాయకులు రాజపల్లి సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డి, చందుపట్ల జనార్దన్, కొలిపాక సమ్మయ్య, వేల్పుల రత్నం, హరిప్రసాద్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

